అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్’జలాలి వల్ ఇక్రామ్

సౌబాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నమాజు ముగించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు క్షమాభిక్ష కోరుకునేవారు. తరువాత ఇలా పలికేవారు “అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్’జలాలి వల్ ఇక్రామ్” (ఓ అల్లాహ్! నీవు సంపూర్ణ శాంతివి, శాంతి, ప్రశాంతత అన్నీ నీ నుంచే; శుభాలన్నీ నీ కొరకే, ప్రతి శుభమూ నీ నుంచే; మహోన్నత, పరమ పవిత్రత, ఠీవి, వైభవము, తేజస్సు గలవాడా; మరియు కీర్తి, గౌరవం, ఘనత గలవాడా). అల్-వలీద్ ఇలా అన్నారు: “నేను అల్-ఔజాయీ ని ‘అల్ ఇస్తిగ్’ఫార్’ అంటే ఎలా అడగాలి?” అని ప్రశ్నించాను. దానికి ఆయన “అస్తగ్’ఫిరుల్లాహ్, అస్తగ్ఫిరుల్లాహ్” అని పలుకు” అన్నారు.” (అస్తగ్ఫిరుల్లాహ్: నేను అల్లాహ్ నుండి క్షమాభిక్ష కోరుతున్నాను) [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

నమాజు ముగించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు “అస్తగ్’ఫిరుల్లాహ్, అస్తగ్’ఫిరుల్లాహ్, అస్తగ్’ఫిరుల్లాహ్” అని పలికేవారు. తరువాత ఆయన ఈ పదాలతో తన ప్రభువును కీర్తించేవారు: “అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్’జలాలి వల్ ఇక్రామ్”. ఎందుకంటే అల్లాహ్ – ఆయనే శాంతి, ఆయన తన గుణగణాలలో పరిపూర్ణుడు. ఎటువంటి లోపము కానీ, దోషము కానీ లేని వాడు; మిగతా ఏ విషయం నుండీ కాకుండా, ఈ ప్రపంచపు కీడు మరియు హాని నుండి, మరియు పరలోకపు కీడు మరియు హాని నుండి మీరు పరమ పవితృడు అయిన ఆయన రక్షణ కోరుతారు. పరమపవిత్రుడు అయిన ఆయన (అల్లాహ్) ఈ రెండు లోకాలలో నిశ్చయంగా ఎన్నో రెట్లు శుభాలను ఉంచాడు. ఆయనే సర్వోన్నతుడు, మరియు ఆయనే దయ, కరుణ, కృప గలవాడు.

http://sunnah.global/hadeeth/te/show/10947